విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 209 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జనవరి 2025 | వెల : రూ 10/-



## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

- ఒకరు యువశక్తి....మరొకరు మహిళా శక్తి
- కీర్తించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

బెంగళూరు,
కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలను ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శక్తి స్వూరుపులగా కొనియాడారు. ప్రియాంక 'స్త్రీ శక్తి'కి, రాహుల్ గాంధీ 'యువ శక్తి'కి చిహ్నాలుగా పేర్కొన్నారు. కర్ణాటకలోని బెళగావిలో నిర్వహించిన 'గాంధీ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ప్రసంగించారు. 'స్వాతంత్య్ర పోరాటయోధులు కిత్తూరు -మిగతా 3 లో




## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట



### తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- అమెజాన్, యూనిలీవర్, స్కై రూట్ ఏరోస్పేస్, సిఫి టెక్నాలజీస్ ప్రతినిధులతో నేడు రేవంత్ భేటీ
- పలు ఒప్పందాలు చేసుకొనే అవకాశం

హైదరాబాద్,
కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ -మిగతా 3 లో



## కుంభమేళాలో వివిపిల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు

న్యూఢిల్లీ,
ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు -మిగతా 3 లో



## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం

వాషింగ్టన్,
అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా -మిగతా 3 లో



## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

- ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,
ప్రజాపాలన కాదు, మాది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. మా సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా -మిగతా 3 లో

### కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు..

## వంచన రాజ్యం

- రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది
- రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలు
- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,
ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కావివి ముమ్మాటికి -మిగతా 3 లో




## యువత జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు
- ఘాటు విమర్శలు చేసిన రాహుల్

న్యూఢిల్లీ,
భాజపా పాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీ ఘటనలు నమోదవుతున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. పేపర్ లీకేలను యువత హక్కులను కాలరాసే ఆయుధంగా కాషాయ పార్టీ -మిగతా 3 లో

## ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి
- చలపతి సహా పలువురు అగ్రనేతలను మట్టుబెట్టిన బలగాలు
- నక్సల్స్ లేని భారత్ దిశగా అడుగులు అంటూ అమిత్ షా ట్వీట్

రాయపూర్,
ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ప్రధాన మావోయిస్టులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డ ఉన్నారు. -మిగతా 3 లో



# కాశ్మీర్ ఎదురు కాల్పుల్లో జవాన్ మృతి

**సంతాపం ప్రకటించిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,**
జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి చెందాడు. ఈ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ కార్తీక్ సంతాపం ప్రకటిస్తూ.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నానని చంద్రబాబు ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన జవాన్ కార్తీక్ మృతి కావడం బాధాకరమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. దేశ రక్షణ కోసం అమరుడైన జవాన్ చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని, ఆయన కుటుంబానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం పరంగా అండగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు.

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య


**మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన**



**మహబూబ్‌నగర్**
వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

# మహిళా కమిషన్‌కు వేణుస్వామి క్షమాపణలు

**–నాగచైతన్య, శోభితలపై వ్యాఖ్యలు ఉపసంహరణ**



**హైదరాబాద్,**
మహిళా కమిషన్ నోటీసులతో దెబ్బకు దిగి వచ్చిన వేణుస్వామి క్షమాపణలు చెప్పారు. అలాగే గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. గతంలో నాగచైతన్య, సమంతలు ఎలా అయితే విడిపోయారో.. ఇప్పుడు నాగ చైతన్య, శోభితలు కూడా ఎక్కువ కాలం కలిసి ఉండరని జోష్యం చెప్పిన వేణు స్వామి.. ఉమెన్ కమిషన్ ముందు నాగ చైతన్య, శోభితలపై గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉమెన్ కమిషన్‌కు కూడా ఆయన క్షమాపణలు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకూడని వేణు స్వామిని ఉమెన్ కమిషన్ హెచ్చరించింది. నాగ చైతన్య, శోభితల ప్రేమ వ్యవహారం బయటికి రావడం, ఆ తర్వాత పెళ్లి అనేలా వార్తలు వచ్చిన నేపథ్యంలో వేణు స్వామి ఎప్పటిలానే ఆ జంటపై జోష్యం చెప్పి.. ఇద్దరూ మళ్లీ విడాకులు తీసుకుంటారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఫిలిం జర్నలిస్ట్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఉమెన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఉమెన్ కమిషన్, వేణు స్వామికి నోటీసులు జారీ చేసింది. ఉమెన్ కమిషన్ నోటీసులను సవాలు చేస్తూ వేణు స్వామి హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు కూడా ఉమెన్ కమిషన్ ముందు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేణు స్వామికి మరోసారి నోటీసులు జారీ చేసింది ఉమెన్ కమిషన్. దీంతో మంగళవారం ఉమెన్ కమిషన్ కార్యాలయానికి హాజరైన వేణు స్వామి.. గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపి, క్షమాపణలు కోరారు.

# ఢిల్లీలో కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య


**–మరో హామీతో ముందుకు వచ్చిన బిజెపి**



**న్యూఢిల్లీ,**
ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఎన్నికల్లో విజయం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్ పార్టీలు వోటర్లను ఆకర్షించేందుకు హామీలను గుప్పిస్తున్నాయి. ఇప్పటికు మేనిఫెస్టోను ప్రకటించిన బిజెపి తాజాగా మంగళవారం మరొక మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య సౌకర్యం కల్పిస్తామని బిజెపి వాగ్దానం చేసింది. పాలిటెక్నిక్‌ర ఐటిఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల (ఎస్‌సి) విద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైపెండ్ పథకం కింద ప్రతి నెల రూ. 1000 వంతున ఉపకార వేతనాలు అందజేస్తామని పార్టీ హామీ ఇచ్చింది. యుపిఎస్‌సి, రాష్ట్ర సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేస్తామని పార్టీ ప్రకటించింది. ఒక ఆటో ట్యాక్సీ డ్రైవర్ సంక్షేమ మండలిని ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించిన బిజెపి డ్రైవర్లకు రూ. 10 లక్షల జీవిత బీమా, రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. అదే విధంగా ఇళ్లలో పని చేసే కార్మికుల కోసం సంక్షేమ మండలి ఏర్పాటుకు, అవే బీమా సౌకర్యాల కల్పనకు పార్టీ వాగ్దానం చేసింది. కేంద్ర మాజీ మంత్రి, బిజెపి సీనియర్ నేత అనురాగ్ ఠాకూర్ ఈ మేరకు బిజెపి సంకల్ప్ పత్ర పార్ట్ 2ను విడుదల చేశారు. ఆప్ హయాంలో చోటు చేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని అనురాగ్ ఠాకూర్ తెలియజేశారు. ఢిల్లీలో జల్ జీవన్ మిషన్ అమలులో విఫలమైనందుకు ఆప్ ప్రభుత్వాన్ని అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. సంకల్ప్ పత్ర పార్ట్ 1ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఇటీవలే విడుదల చేశారు. గర్భిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థిక సాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2500 ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్‌పిజి సిలిండర్లను రూ. 500 ధరకే అందజేయడం వంటివి బిజెపి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి. మరొక వైపు బిజెపి మేనిఫెస్టోపై ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బిజెపి అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికీ ఉచిత విద్య అభిస్తోందని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కేజ్రీవాల్ కోరారు.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు


**–దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు**




**హైదరాబాద్,**
హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# మూడో ప్రపంచ యుద్ధం రానివ్వను

**– అక్రమ వలసదారులను బహిష్కరిస్తా**
**– బైడెన్ చర్యలు రద్దు**
**– టిక్‌టాక్‌లో 50 శాతం వాటా : ప్రమాణస్వీకారానికి ముందు ట్రంప్ వ్యాఖ్యలు**




**వాషింగ్టన్:**
మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. దేశ సరిహద్దుల అతిక్రమణను నిరోధిస్తానని చెప్పారు. బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటల వ్యవధిలోనే మాజీ అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న కార్యనిర్వాహక చర్యలన్నింటినీ రద్దు చేస్తానని స్పష్టం చేశారు. టిక్‌టాక్ ఉమ్మడి భాగస్వామ్యంలో అమెరికాకు యాభై శాతం వాటా ఉంటుందని ప్రకటించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు వాషింగ్టన్ డీసీలోని క్యాపిటల్ వన్ అరేనాలో జరిగిన మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) విజయోత్సవ ర్యాలీని ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. 'అమెరికా చరిత్రలో ఏ అధ్యక్షుడు చేయని విధంగా ప్రజలకు అత్యుత్తమమైన మొదటి రోజును, అతి పెద్ద మొదటి వారాన్ని, అత్యంత అసాధారణమైన తొలి వంద రోజులను అందించబోతున్నాము' అని ఆయన చెప్పారు.

**ఇక భారీగా 'బహిష్కరణలు'**
'రేపు సాయంత్రం సూర్యాస్తమం అయ్యే లోగా మా దేశంపై అక్రమ వలసదారుల దాడిని నిలిపేస్తాం. సరిహద్దులను అతిక్రమించి అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారు తిరిగి స్వస్థలాలకు పోవాల్సిందే. మా సంపదను తిరిగి దక్కించుకుంటాం' అని ట్రంప్ అన్నారు. అధికార యంత్రాంగం త్వరలోనే దేశ సరిహద్దులను తన నియంత్రణలోకి తీసుకుంటుందని చెప్పారు. అమెరికా చరిత్రలోనే అతి పెద్దదైన 'బహిష్కరణ' ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. వేలాది మంది అక్రమ ఇమ్మిగ్రెంట్లను స్వదేశాలకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు. 'దానికి ముందు బహిరంగ సరిహద్దులు, కారాగారాలు, మానసిక సంస్థలు, మహిళల క్రీడల్ని పురుషులు ఆడడం, ట్రాన్స్‌జెండర్ల గురించి కనీసం ఎవరూ ఆలోచించనైనా ఆలోచించరు. అమెరికా భూభాగంలో అక్రమంగా నివసిస్తున్న వారిని, వలస వచ్చిన నేరగాళ్లను బహిష్కరిస్తాం' అని చెప్పారు.

**అదంతా నా ఘనతే**
గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి కుదిరిన ఒప్పందం తన ఘనతేనని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే యుద్ధమే వచ్చి ఉండేది కాదని అన్నారు. 'మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపన కోసం తొలి దశగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని సాధించాము. నవంబరులో మన చారిత్రక విజయం కారణంగానే ఇది సాధ్యపడింది. తొలి బందీ ఇప్పుడే విడుదలయ్యాడు. ఒప్పందాన్ని తానే కుదిర్చానని బైడెన్ చెబుతున్నాడు. మంచిదే%ొ%నేను అధ్యక్షుడిగా ఉండి ఉంటే గాజా యుద్ధం జరిగేదే కాదు' అని అన్నారు. బాధ్యతలు చేపట్టబోతున్న తమ అధికార యంత్రాంగం మూడు నెలల కంటే తక్కువ వ్యవధిలోనే ఇదంతా సాధించిందని చెప్పారు. 'వారు నాలుగు సంవత్సరాలు అధ్యక్షులుగా ఉండి చేసిన దాని కంటే అధ్యక్షుడిని కాకపోయినా నేను అంతకంటే ఎక్కువే సాధించాను' అని వ్యాఖ్యానించారు. 'ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేస్తాను. మధ్యప్రాచ్యంలో గందరగోళాన్ని నివారిస్తాను. మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా అడ్డుకుంటాను' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.

**మళ్లీ వచ్చిన టిక్‌టాక్**
టిక్‌టాక్‌ను ఆన్‌లైన్‌లోకి తెచ్చిన ఘనత కూడా తనదేనని ట్రంప్ చెప్పారు. చైనీయులకు చెందిన వీడియో–షేరింగ్ యాప్‌ను కాపాడేందుకు అమెరికా ఉమ్మడి భాగస్వామ్యాన్ని నెలకొల్పుతుందని తెలిపారు

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)

యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ



యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

(మొదటి తరువాయి)

గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా



వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ ఈ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

(మొదటి తరువాయి)

మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి తరువాయి)

చిత్తూరు జిల్లావాసి అయిన చలపతిపై ప్రభుత్వం గతంలో రూ.కోటి రివార్డు ప్రకటించింది. దీంతో జనవరి 19 రాత్రి నుంచి పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య 16కు చేరిందని పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిన్న ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా.. తెల్లవారుజామున జరిపిన గాలింపులో మరో 14 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే భారీస్థాయిలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఈ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ జరుగుతోంది. ఇందులో వెయ్యి మంది వరకు భద్రతా సిబ్బంది పాల్గొన్నట్లు తెలుస్తోంది.మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్స్ లేని భారత్ దిశగా కీలక అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని ఆయన తెలిపారు. ఈ ఎన్ కౌంటర్ నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ లాంటిదన్నారు. మన భద్రతా బలగాలకు ఇదో గొప్ప విజయం అని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో నక్సలిజం చివరి దశలో ఉందని ఎద్దేవా చేశారు. సీఆర్‌పీఎఫ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని షా చెప్పారు. అయితే, ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో జనవరి 19వ తేదీ రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ కొనసాగుతుంది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 16 మంది మావోలు మరణించగా.. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారని అమిత్ షా పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న బలగాలపై ప్రశంసలు జల్లు కురుపించారు. మన భద్రతాదళాలకు ఇది గొప్ప విజయమని, నక్సల్స్ రహిత భారత్ దిశగా ఇది కీలక అడుగు అని కొనియాడారు. ఈ ఎన్ కౌంటర్ కేంద్ర కమిటీ సభ్యులు మనోజ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డూ, ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు.

## రాహుల్ , ప్రియాంకలు శక్తి స్వరూపులు

(మొదటి తరువాయి)

రాణి చెన్నమ్మ, ఝాన్సీ లక్ష్మీ బాయ్‌తో ప్రియాంకను ప్రజలు పోల్చుకుంటున్నారు. ప్రియాంక స్త్రీ శక్తికి చిహ్నం. ఆమె ఎంతో దృఢమైన మహిళ. తన తండ్రి రాజీవ్ గాంధీ మరణం తర్వాత ఆమె తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చారు. బెళగావి బిడ్డ కిత్తూరు రాణి చెన్నమ్మ గొప్ప మహిళ. ఆమె ప్రజల కోసం ఎంతో పోరాటం చేశారు. ప్రస్తుతం భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా ప్రియాంక పోరాడుతున్నారు' అని ఖర్గే పేర్కొన్నారు. 'ప్రియాంక స్త్రీ శక్తికి.. రాహుల్ గాంధీ యువశక్తికి చిహ్నం. మేమంతా ప్రజల వెంటే ఉంటాం' అని అన్నారు. ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబమే లక్ష్యంగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## కుంభమేళాలో వివిపిల తాకిడి

(మొదటి తరువాయి)

ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హామీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో మీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. మీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. మీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువత జీవితాలతో ఆడుకుంటున్న బీజేపీ

(మొదటి తరువాయి)

మార్చుకుందని ఆరోపించారు. 'భాజపా పాలిత రాష్ట్రాల్లో నిత్యం ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నిరసనలు చేపట్టిన బీపీఎస్‌సీ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అభ్యర్థులను కలిసినప్పుడు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. పేపర్ లీక్ అయితే.. కచ్చితంగా అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంది. ప్రస్తుతం అభ్యర్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడికి యత్నించారు. బాధితులపై కేసులు పెట్టారు' అని రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియో పోస్టు పెట్టారు. '28 పరీక్షా కేంద్రాల్లో రిగ్గింగ్ జరిగినా ప్రభుత్వం ఇంకా అంగీకరించేందుకు సిద్ధంగా లేదు. ఇది కేవలం బిహార్‌కు సంబంధించిన సమస్య కాదు. యావత్ దేశానికి చెందిన సమస్య. అభ్యర్థుల నిరసనల అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతాం' అని హామీ ఇచ్చారు. కాగా.. గతేడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సంపాదకీయం

# కాలుష్యంపై కానరాని హామీలు !

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు.అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు.గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

# అయోధ్య ఆలయానికి వార్షికోత్సవ శోభ!

హిందువుల ఐదు శతాబ్దాల స్వప్నం నెరవేరి అప్పుడే ఏడాది గడిచింది. 2024 జనవరి 22న అయోధ్యలో నిర్మించిన భవ్య రామ మందిర ఆరంభోత్సవాన్ని తలచుకుంటే మది ఉప్పొంగుతుంది. ప్రపంచ దేశాలు ఒళ్లంతా కళ్ళు చేసుకుని వీక్షించిన సుమధుర ఘట్టం అది. బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవ వేడుకను జరుపుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం సిద్ధమవుతున్నది. 'ప్రతిష్ఠ ద్వాదశి' పేరుతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనవరి 11 నుంచి 13 వరకూ ప్రతిష్ఠాపన వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. న భూతో న భవిష్యత్ అనే రీతిలో భూమండలమంతా సంబరాలు చేసుకున్న ఈ సుదినానికి నేటికి ఏడాది.న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా సుప్రీంకోర్టులో విజయం సాధించి మందిరం నిర్మించుకున్న సందర్భం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. శ్రీమంతుల నుంచి పేదవారి వరకు ప్రతి హిందువూ మనస్ఫూర్తిగా నిధి సమర్పించి నిర్మించుకున్న ఈ మందిరం హిందువుల స్వాభిమాన సంకేతం. కులాలు, వర్గాలు, ప్రాంతాలు,






భాషలు, పేద ధనిక తరతమ భేదాలు మరిచి అంతా రామనామం జపించిన ఐక్యతా రాగం రామ మందిరం ప్రతిష్ఠ సందర్భం. ప్రతి ఇంటికీ రాములవారి అక్షింతలను అందజేసి మందిర ప్రారంభానికి ఆహ్వానించిన కార్యక్రమం ఓ అద్భుతం. 2024 జనవరి 1 నుంచి 15 వరకు దేశంలోని 11 కోట్ల కుటుంబాలకు అక్షింతలు అందజేసిన కార్యక్రమం ఓ ఆధ్యాత్మిక విప్లవం. దాదాపు 40 కోట్లకు పైగా శ్రీరామ భక్తులను కలిసి అక్షింతలు ఇచ్చి అయోధ్యకు ఆహ్వానించడం ఓ ఘన చరిత్ర. మందిరం ప్రారంభం రోజున పూజ సామాగ్రికి, పూలూ పండ్లకూ కొరత ఏర్పడింది. దేవాలయాలు కిక్కిరిసిపోయాయి. జనవరి 22వ తేదీ రాత్రి దీపావళిని మించి టపాసులు పేలాయి. ప్రతి ఇంటిపైనా దీపాలు వెలిగాయి. ఇలా ఒకటేమిటి, ఒళ్ళు పులకరింపచేసే ఆనాటి స్మృతులు అనేకం. రామాలయ ప్రారంభం తర్వాత ప్రజలు తాజ్ మహల్‌ను మించి అయోధ్య రాముడిని దర్శించుకోవడం విశేషం. 2024 జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 13.55 కోట్ల మంది భారతీయులు, లక్షలాది మంది విదేశీయులు దర్శించుకున్నారు. అంటే నెలకు దాదాపు కోటికి పైగా భక్తులు రాములవారిని దర్శించుకున్నారు.

# ఆత్మస్తుతి, పరనింద!

సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించిన అమెరికా 47వ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగం, వెంటనే తీసుకున్న నిర్ణయాలు ఊహించిన విధంగానే ఉన్నాయి. ఇంకా అనేక అంశాల మీద వైఖరులు, ఆచరణను ప్రకటించాల్సి ఉంది. ప్రమాణస్వీకార సభకు వచ్చిన వారంతా వంది మాగధులు, లాభాలను ఆశించే కార్పొరేట్ శక్తులు, వారికి మద్దతునిచ్చే రాజకీయ నేతలే గనుక హర్షధ్వానాలు, ఆహా ఓహోలకు కొదవ లేకుండా సాగింది. అలాంటి వారిని అలరించేందుకు, మద్దతుదార్లను సంతుష్టీకరించేందుకు పలికిన పలుకుల సారం చూస్తే ఆత్మస్తుతి, పరనింద, ఎదురుదాడితో సాగిందన్నది స్పష్టం.' నేటి నుంచి ప్రపంచంలో మరోసారి అమెరికాను గౌరవిస్తారు.ప్రతి క్షణం, ప్రతి రోజు అమెరికాను అగ్రస్థానంలో నిలుపుతా. స్వారభౌమత్వాన్ని, భద్రతను పునరుద్దరిస్తా.గతం కంటే బలంగా, గొప్పగా దేశం మారుతుంది. మరమ్మతు చేయటానికి వీల్లేని విధంగా సమాజ మూలస్తంభాలను గత పాలకులు దెబ్బతీశారు.విదేశాల సరిహద్దులను కాపాడేందుకు గత ప్రభుత్వం అపరిమిత నిధులు ఇచ్చింది తప్ప అమెరికా సరిహద్దులు, స్వంత జనాన్ని రక్షించేందుకు నిరాకరించింది. అమెరికాను మరోసారి గొప్పగా నిలబెట్టేందుకు హత్యాయత్నం నుంచి దేవుడు నన్ను రక్షించాడు. ఈ రోజు అమెరికన్లకు విముక్తి దినం.' ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఇలాంటివే ఎన్నో ఉన్నాయి.

గత ప్రభుత్వం తీసుకున్న వాటిలో 78 నిర్ణయాలను రద్దు చేస్తూ సంతకాలు చేశాడు. వాతావరణ మార్పులపై 2016లో కుదిరిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలగటం వాటిలో ఒకటి. తొలిసారి 2017లో ఆ నిర్ణయం తీసుకున్నాడు. తరువాత అధికారానికి వచ్చిన జో బైడెన్ తిరిగి ఒప్పందంలో అమెరికాను చేర్చాడు. దాన్ని ట్రంప్ రెండోసారి తిరగదోడాడు. కాలుష్యం, భూతలం వేడెక్కకుండా చూసే బాధ్యత నుంచి వైదొలగటం అత్యంత బాధ్యతారహితం.కాలుష్యానికి కారణమైన దేశాల్లో అమెరికా ఒకటి. దానివలన సంభవిస్తున్న వ్యాధులు, ఆరోగ్య సమస్యల నివారణ నుంచి కూడా అది



తప్పించుకోలేదు. అనారోగ్యం నుంచి కూడా లాభాలు పిండుకుంటున్న కార్పొరేట్ ఔషధ సంస్థలకూ అది నిలయమే. అలాంటి దేశం ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి తప్పుకోవాలని ట్రంప్ సంతకం చేశాడు.

కరోనా సమయంలో ప్రపంచ మంతటా 70లక్షల మంది మరణిస్తే అత్యంత బాధ్యతా రహితంగా వ్యవహరిం చిన ఆ 'పిచ్చివాడి' కారణంగా అమెరికాలో పన్నెండు లక్షల ప్రాణాలు పోయాయి.తన వైఫల్యాన్ని మూసిపెట్టేందకు కరోనా కారకురాలు చైనా అని నిర్ధారించాలన్న ట్రంప్ ఒత్తిడిని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరాకరించిన కారణంగా తొలిసారి తన ఏలుబడిలో వైదొలిగాడు. పారిస్ ఒప్పందం మాదిరే బైడెన్ తిరిగి ప్రవేశించి అంతకుముందు మాదిరే నిధులు ఇచ్చాడు. ఇప్పుడు ట్రంప్ మళ్లీ మొదటికి వచ్చాడు.అమెరికా అంతర్గత అంశాలకు వస్తే ఉద్యోగాల రిక్రూట్‌మెంట్‌ను స్తంభింప చేశాడు.

స్వర్ణయుగం ఇప్పటి నుంచే ప్రారంభమైందని ట్రంప్ వర్ణిస్తే, రారాజు తిరిగి వచ్చాడంటూ ఎలన్ మస్క్, సుందర్ పిచ్చరు, టిమ్ కుక్ వంటి వారు పొంగిపోయారంటే కార్పొరేట్ శక్తులు రెచ్చిపోతాయన్నది స్పష్టమే. దాన్ని మరోవిధంగా చెప్పాలంటే కార్మికవర్గం మీద దాడి పెరుగుతుంది. జో బైడెన్ ఎన్నికను అంగీకరించేది లేదంటూ 2021లో అమెరికా అధికార కేంద్రంపై దాడికి పాల్పడిన తన అనుచరులు 1500 మందిపై కేసులను ఉపసంహరించాడు, 14 మంది పచ్చి మితవాదులకు శిక్షలు తగ్గించాడు. మెక్సికో సరిహద్దులో అత్యవసర పరిస్థితి ప్రకటించి అక్రమంగా వచ్చేవారిని ఉగ్రవాదులుగా పరిగణించాలని ఆదేశించాడు. ఆర్కిటిక్ ప్రాంతంలో కోటీ 60లక్షల ఎకరాల్లో చమురు తవ్వకాలపై నిషేధాన్ని ఎత్తివేశాడు.ప్రపంచమంతా కాలుష్యం లేని హరిత ఇంధనం కోసం చూస్తుంటే చమురు కార్పొరేట్లకు అనుకూలంగా ట్రంప్ ముందుకు పోతున్నాడు. గతంలో ప్రత్యేకంగా జరిగిన మేలేమీ లేదు, అయినప్పటికీ ట్రంప్ రెండోసారి అధికారానికి వస్తే భారత్‌కు మేలు జరుగుతుందా, కీడు జరుగుతుందా?

నరేంద్రమోడీతో ఉన్న స్నేహం దేనికి దారితీస్తుంది? అనే రీతిలో మనదేశంలో చర్చలు సాగుతున్నాయి. ట్రంప్ విధానాలు పూర్తిగా వెల్లడిగాకుండా వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. ఒక్క రోజులో ఉక్రెయిన్ పోరును ఆపుతానని చెప్పిన పెద్దమనిషి ఒక్క రోజులోనే మడమతిప్పి అంతా పుతినే చేస్తున్నాడంటూ ధ్వజమెత్తాడు. అందుకే అతడు ఎప్పుడేం మాట్లాడుతాడు, ఏం చేస్తాడని ప్రపంచమంతా ఎదురు చూస్తున్నట్లుగానే మనపట్ల వైఖరి గురించి మనకూ ఆసక్తికరమే!

# కేంద్రంలో గందరగోళం

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న బిజెపి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏ విషయం చూసినా గందరగోళం సృష్టించే ఆనవాయితీని అలవర్చుకుంది. అమరావతి, పోలవరం, తిరుమల తిరుపతి దేవస్థానం, వైజాగ్ స్టీల్.. అంశం ఏదైనా చెప్పేదొకటి చేసేదింకొకటి. ప్రధాని మోడీ ఒకటి మాట్లాడతారు కేంద్ర మంత్రి ఇంకొకటంటారు, రాష్ట్ర బిజెపి నాయకులు వేరొకటి ప్రచారంలో పెడతారు. ప్రస్తుతం హాట్ టాపిక్ అయింది విశాఖ ఉక్కుకు కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజి. పది వేల కోట్లు పెట్టుబడిలో భాగస్వామ్యం చేస్తాం, తతిమ్మా 1,140 కోట్లనూ వర్కింగ్ కేపిటల్ లోన్‌లో ప్రాధాన్యతా వాటాగా మారుస్తాం అన్నారు ఉక్కు మంత్రి. ఆయనే ఫ్యాక్టరీకి 35 వేల కోట్ల అప్పులున్నాయని లెక్కలు చెప్పారు. కడకు వైజాగ్ స్టీల్‌ను ఏం చేయబోతున్నారో ఇతమిద్ధంగా తెలపలేదు. 2021 జనవరి 7న మోడీ సర్కార్ వైజాగ్ స్టీల్‌ను స్ట్రాటజిక్ సేల్ కింద వంద శాతం అమ్మాలని నిర్ణయించింది. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు నినాదంతో సుదీర్ఘ పోరాటాల ఫలితంగా వైజాగ్ స్టీల్ నెలకొల్పబడింది. ఉత్తరాంధ్ర అభివృద్ధికి తలమానికం. లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించే భారీ పరిశ్రమ. ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాలుగేళ్లుగా కార్మికులు పోరాడుతున్నారు. ఉక్కును పరిరక్షిస్తామని బిజెపి మినహా అన్ని పార్టీలూ ఎన్నికల్లో వాగ్దానం చేశాయి. విశాఖ ఉక్కును ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలన్నది కార్మికుల, ప్రజల డిమాండ్. సొంత ఇనుప గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని నినదిస్తున్నారు. ఇన్నేళ్లకు స్పందించిన మోడీ ప్రభుత్వం ఆ ఒక్కటీ అడక్కు అన్నట్లు వ్యవహరించి అయోమయం కలిగించడం అభ్యంతరకరం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్లాంట్‌కు ప్యాకేజి ఇవ్వడం ఆహ్వానించదగినదే. ప్రైవేటీకరణపై స్పష్టత ఇవ్వకపోవడం ప్రజలనూ మబ్బులో పెట్టడమే. కార్మికుల డిమాండ్లను నెరవేర్చి ప్రైవేటీకరణ ఉండబోదని కేంద్రం విస్పష్ట ప్రకటన చేస్తేనే కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని నడుపుతున్న బిజెపి, టిడిపి, జనసేన పార్టీల చిత్తశుద్ధి నిరూపణ అవుతుంది. అప్పటి వరకు ప్రతిష్టాత్మక విశాఖ ఉక్కు మెడపై కత్తి వేలాడుతూనే ఉంటుంది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా వైజాగ్ స్టీల్‌కు సాయం చేశామన్నారు ప్రధాని. ఆత్మనిర్భర్ కార్యక్రమాలన్నీ అప్పులు, ప్రైవేటీకరణ పైప్‌లైన్లే. పిఎస్‌యులకు ప్యాకేజీలిచ్చి అనంతరం అమ్మేసిన ఉదాహరణలూ ఉన్నాయి. ఇటీవలి విశాఖ పర్యటనలో ప్రధాని ఉక్కుపై మాట మాత్రం ప్రస్తావించకుండా ఇప్పుడు హఠాత్తుగా ప్యాకేజి ప్రకటన వెనుక మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ప్రభావం ఉన్నట్లుంది. ఒక వైపు ప్రైవేటు ఉక్కుకు అన్ని సదుపాయాలూ కల్పిస్తూ మరో వైపు ప్రభుత్వరంగంలోని విశాఖ ఉక్కును చిదిమేస్తే ప్రజల, కార్మికుల నుంచి వ్యతిరేకత వస్తుందన్న భయంతో వ్యూహాత్మకంగా ప్యాకేజిని తెరమీదికి తెచ్చారన్న వాదనలను కొట్టిపారేయలేం.

# దావోస్ పర్యటనలో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం








దావోస్‌ప్రజా స్వేచ్ఛ

స్విట్జర్లాండ్?లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఇఎఫ్) 2025 వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు దావోస్?లో తెలంగాణ ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ %ఖీవీజ+% దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యానివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

# ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది

-ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెద్దమందడి. ప్రజా స్వేచ్ఛ

ఘణపురం మండలం, ఉప్పరిపల్లి గ్రామం లో, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, ఘణపురం మండలం ఉప్పర్ పల్లి, పెద్దమందడి మండల చీకరుచెట్టు తండా, ముందరి తండాలలో నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, లతో కలిసి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్. ఆయా మండలాల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తాసిల్దార్లు వ్యవసాయ అధికారులు ప్రత్యేక



# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు

**ప్రజా స్వేచ్ఛ జనవరి 21 వలిగొండ ప్రతినిధి**
మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామసభ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్నేహలత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డా.సంధ్య మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి ఉపాధి హామీ ఆఫీసర్ విక్రమ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ పథకం,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా పాలన,కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి గ్రామసభలో తెలియజేయడం జరిగిందని అన్నారు.ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా



పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని వివరించారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త రాపోలు సునీత ఆశా కార్యకర్త పాలోజు సంతోష గ్రామ నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి పాలోజు రాజయ్య గోద అచ్చయ్య బాలగోని మల్లయ్య బందారపు రాములు కోనపూరి శ్రీశైలం దంతూరి నరేష్ కుమార్ కాటం గణేష్ దంతూరి గోపి నారీ రమేష్ రాపోలు ఎల్లయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గిడుగు రామ్మూర్తి జాతీయ సాహిత్య పురస్కారానికి కవి గంప ఉమాపతి ఎంపిక

**ప్రజా స్వేచ్ఛ ౹ ప్రతినిధి కరీంనగర్,జనవరి 21**
నగరంలోని గాయత్రి నగర్ కు చెందిన ప్రముఖ కవి గంప ఉమాపతి గిడుగు రామ్మూర్తి పంతులు స్మారక జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యారు.ఈమేరకు బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ఈ స్మారక జాతీయ పురస్కారాన్ని కవి ఉమాపతికి ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయనున్నారు.గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్తంలో ఇచ్చే ఈ పురస్కారానికి వందలాది మంది కవులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉండగా,కరీంనగర్ పట్టణవాసి గంప ఉమాపతికి జాతీయ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు కవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక అంశంలో ఎందుకిలా అనే పుస్తకం వ్రాసినందుకు గంప ఉమాపతి ఈ



స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు 1958లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో గంప నారాయణ యశోద దంపతులకు జన్మించిన ఉమాపతి కరీంనగర్ లో ఇంటర్,డిగ్రీని పూర్తి చేశారు. తెలుగు పత్రికలలో ఎన్నో కవితలు ఉమాపతి వ్రాసినవి ప్రచురితమయ్యాయి. సమాజాన్ని చైతన్యపరిచేలా, అభ్యుదయ భావాలతో, నిజాయితీకి నిలువుటద్దంగా, నైతిక విలువలతో కూడిన జీవనం కొనసాగిస్తున్న ఉమాపతి సేవలకు ఈ జాతీయ స్మారక సాహిత్య పురస్కారం దక్కింది. నేడు జరిగే ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి రాధా రాణి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. జిల్లా వాసవి ఈ అరుదైన స్మారక సాహిత్య పురస్కారం లభించడం పట్ల జిల్లా వ్యాప్తంగా కలుగులో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రొఫెసర్ కోదండరాం,ఎంపీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





**ప్రజా స్వేచ్ఛ జనవరి 21 శేరి లింగంపల్లి**
హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం 2025 నూతన క్యాలెండర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఎంపి ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలకు చైర్మన్లు చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కనిపించాలని వినతి పత్రం ఇస్తున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్ సాయన్న సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు

# ఆరోవ వార్డులో వార్డు సభను ప్రారంభించిన కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి

**ప్రజా స్వేచ్ఛ జనవరి 21 పోచారం మున్సిపాలిటీ**
పోచారం మున్సిపల్ ఆరవ వార్డులో గ్రామ వార్డ్ సభ కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి సభా కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగిరెడ్డి సాయి రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు వార్డు సభ కార్యక్రమంలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టినందున, మొదటి విడతలో భాగంగా లబ్ధిదారుల పేర్లను తెలపడం ఇంకా రాని వాళ్లకు



విడతల వారీగా ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రయత్నం గా ప్రయత్నం చేస్తున్న కాబట్టి దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారుల సలహా సూచనలను అందించి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుల్లెంగుల బలరాములు,వరికుప్పల వెంకటేష్,కొండయ్య బి ఆర్ ఎస్ ఆరవ డివిజన్ ప్రెసిడెంట్ హేండిగా మధుమోహన్ పోచారం మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలకూరి నాగరాజుగౌడ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**ప్రజా స్వేచ్ఛ జనవరి 21 రామన్నపేట ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన లవణం జనార్ధన్ దశదినకర్మలో పాల్గొని జనార్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గొరిగె నరసింహ పున్న వెంకటేశం ఎండి ఆమీర్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిర్యాల మల్లేశం లవణం రాము బొడ్డు అల్లయ్య ఎండి ఏజాస్ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి ఎండి మోసబ్ బాసాని రాజు మేడి రాజు కర్రె శీను ఎండి అంజాద్ భగవంతు,బట్టే క్రిష్ణ మూర్తి అముద శ్రీనివాస్,తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా రిపోర్టర్ శ్రీకాంత్



# యాదవ్ జన్మదిన వేడుకలు

**ప్రజా స్వేచ్ఛ జనవరి 21శేరి లింగంపల్లి ప్రతినిధి ( అశోక్ )**
నిజం చెపుతాం రిపోర్టర్ శ్రీకాంత్ యాదవ్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ శాలువాను కప్పి పూల గుచ్చం ఇచ్చి కేక్ కట్ చేయించారు . ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, శ్రీకాంత్ యాదవ్, రవి కుమార్, మల్లేష్ గౌడ్, గడ్డం శ్రీను, రాజు, సాయి నందన,శ్రీశైలం, నవీన్ గౌడ్, చింతకింది సత్యనారాయణ గౌడ్, కొండకల శ్రీనివాస్ గౌడ్, సురేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై జోనల్ కమిషనర్ కు వినతిపత్రం



**-బీజేపీ ఇంచార్జి రవికుమార్ యాదవ్**

**ప్రజా స్వేచ్ఛ జనవరి 21శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్)**
నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ ,ట్రాఫిక్ సమస్యలు, మౌలిక వసతుల కల్పన పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే మరియు ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు అన్ని డివిజన్లలో చాల వరకు రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , అలాగే ఆఫీసులు అన్ని తెరుచుకున్నాయని ట్రాఫిక్ సమస్యలు కూడా పెరిగాయని , ఇళ్లకు ,ఆఫీసులకు చేరుకోవడానికి గంటల తరబడి సమయం పడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులు,వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చాలా మంది ఇదే విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చారని కావున తక్షణమే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తీర్చడానికి రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట జనవరి 21: ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 వ తారీఖు నుంచి అర్హులైన వారికి అందించే ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డులు, రైతుభరోసా, ఈ నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ఈరోజు నుంచి ఈ నెల ఇరవై నాలుగవ తారీఖు వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలలో భాగంగా దమ్మపేట మండలంలో పలుచోట్ల గ్రామపంచాయతీ కార్యాలయాలలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలను సందర్శించి అధికారులకు సూచనలు ఇస్తూ

## బిజినెస్

# స్వల్పంగా పెరిగిన బంగారం.. ఫ్లాట్‌గా ముగిసిన వెండి..!

దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర స్వల్పంగా రూ.100 వృద్ధి చెంది రూ.82,100లకు పెరిగింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 వృద్ధితో రూ.81,700లకు చేరుకుంది. సోమవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర ఫ్లాట్‌గా రూ.93,000 వద్ద కొనసాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.426 వృద్ధితో రూ.78,970లకు చేరుకుంది.ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది స్పందిస్తూ 'ఎంసీఎక్స్‌లో తులం బంగారం ధర లాభ పడి రూ.79 వేలకు చేరుకుంది. మెక్సికో, కెనడాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



ప్రకటన నేపథ్యంలో ఎంసీఎక్స్‌లో బంగారం ధర పెరిగింది' అని వ్యాఖ్యానించారు. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 (0.21 శాతం) పెరిగి రూ.91,630లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.20 డాలర్లు (0.66 శాతం) పెరిగి 2,730.50 అమెరికా డాలర్లకు చేరుకుంది. బులియన్ మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం మంగళవారం ట్రేడింగ్‌లో గతేడాది నవంబర్ ఆరో తేదీన జీవిత కాల గరిష్టాన్ని తాకి ప్రస్తుతం 2,725 డాలర్ల వద్ద నిలిచింది. తాజాగా సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన అంతర్జాతీయంగా ట్రేడ్ వార్‌కు దారి తీస్తుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఈ ఏడాది రెండు సార్లు వడ్డీరేట్లను యూఎస్ ఫెడ్ రిజర్వ్ తగ్గిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగిన యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరలతో బులియన్ మార్కెట్ ధరల్లోనూ కరెక్షన్ నమోదవుతుందని తెలుస్తోంది. సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.10 డాలర్లు పలికింది. తాజాగా అమెరికాలో ఎటువంటి ఆర్థిక డేటా వెలువడలేదు. కానీ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విధానాల నిర్ణయాలపై వ్యాపారులు, ఇన్వెస్టర్లు దృష్టిని కేంద్రీకరించారని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ట్రంప్ విధాన నిర్ణయాలను బట్టే బులియన్ మార్కెట్లో ఒడిదొడుకులు నెలకొంటాయని చెప్పారు.


## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!




ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ ను విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్దతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

## టెక్నో స్పార్క్ 30సీ 5జీలో కొత్త వేరియంట్.. ధరెంతంటే..?!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో ( Tecno ) తన టెక్నో స్పార్క్ 30సీ ఫోన్‌లో కొత్త ర్యామ్ ప్లస్ వేరియంట్‌ను సోమవారం ఆవిష్కరించింది. తాజాగా 8జీబీ ర్యామ్ విత్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ మంగళవారం నుంచి అందుబాటులో ఉంటుంది. టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ ఆవిష్కరించిన నాలుగు నెలల తర్వాత కొత్త వేరియంట్ తీసుకొచ్చింది. టెక్నో స్పార్క్ 30సీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 48-మెగా పిక్సెల్ రేర్ కెమెరా యూనిట్, 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5,000ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.



# నేటి నుంచి భారత్-ఇంగ్లాండ్ టీ20 సిరీస్

**-కోల్‌కతా వేదికగా జరగనున్న తొలి టీ20 మ్యాచ్**

**-ముమ్మరంగా సాధన చేస్తున్న ఇరు జట్లు**

గంభీర్ హెడ్‌కోచ్‌గా నియమితుడయ్యాక భారత్ రాణించిన ఫార్మాట్ ఏదైనా ఉందంటే అది టీ20 ఫార్మాటే. వన్డేల్లో ఆడిన మూడు మ్యాచులలోనూ ఓడిపోయింది. టెస్టుల్లోనూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో సిరీస్ కోల్పోయింది. ఇక మరో నెల రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. గంభీర్ కోచ్‌గా కొనసాగాలంటే.. ఆ టోర్నీతో పాటు.. ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లో భారత్ సత్తాచాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న టీ20 సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే సూర్యకుమార్ నేతృత్వంలోని భారత జట్టు.. ఇంగ్లాండ్ జట్లు అక్కడికి చేరుకుని ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. టీ20 ఛాంపియన్ హోదాలో భారత్.. జట్టు నిండా హిట్టర్లతో ఇంగ్లాండ్ బరిలోకి దిగుతోంది. దీంతో ఈ సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదవుతాయనే అంచనాలు ఉన్నాయి. గతేడాది టీ20 ప్రపంచకప్





విజయం తర్వాత కెప్టెన్ రోహిత్, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీలు ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. దీంతో జట్టు మొత్తం పూర్తిగా కుర్రాళ్లతో నిండిపోయింది. బౌలర్లు ఎవరనేది చూడకుండా బంతి పడటమే ఆలస్యం.. స్టాండ్స్‌లోకి పంపించాలనే లక్ష్యంతో భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. టీ20 ప్రపంచకప్ తర్వాత భారత్ 11 మ్యాచ్‌లు ఆడగా.. అందులో ఏడు సార్లు 200 పైచిలుకు స్కోరు నమోదు చేయడం గమనార్హం. టెస్టుల్లోనే బజ్‌బాల్ ఆటతో పరుగుల వరద పారించిన ఇంగ్లాండ్ జట్టు.. టీ20ల్లో అంతకుమించి సత్తాచాటాలని భావిస్తోంది. కేవలం టెస్టులకే కోచ్‌గా ఉన్న మెక్‌కల్లమ్ ఇప్పుడు పరిమిత ఓవర్ల జట్టుకు కూడా కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. దీంతో అతడి నేతృత్వంలో ఆ జట్టు ఎలా రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, నితీశ్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, మహమ్మద్ షమీ, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్)

ఇంగ్లాండ్ జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్), మార్క్ వుడ్, ఫిల్ సాల్ట్, సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్‌స్టోన్, జామీ స్మిత్, గస్ అట్కిన్సన్, జామీ ఓవర్‌టన్, బెన్ డకెట్, బ్రైడన్ కార్సే, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, రెహాన్ అహ్మద్.

# అర్ష్‌దీప్ సింగ్ ను ఊరిస్తోన్న భారీ రికార్డు

ఇంగ్లాండ్ తో తొలి టీ20 మ్యాచ్ కు ముందు టీమిండియా యంగ్ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ను ఓ భారీ రికార్డు ఊరిస్తోంది. అతడు టీ20ల్లో భారీ రికార్డుకు అతి చేరువలోకి వచ్చాడు. అంతర్జాతీయ టీ20ల్లో మరో రెండు వికెట్లు తీస్తే.. ఈ పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా నిలుస్తాడు. ఇంగ్లాండ్‌తో జనవరి 22 నుంచి ప్రారంభం కానున్న ఐదు టీ20 మ్యాచుల సిరీస్‌లో అర్ష్‌దీప్ ఈ రికార్డును చేరుకోవడం ఖాయం. కాగా, ఇంగ్లాండ్‌తో టీ20, వన్డే సిరీస్‌కు సెలెక్ట్ అయిన అర్ష్‌దీప్.. ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్ లోనూ స్థానం సంపాదించుకున్నాడు. టీ20ల్లో అర్ష్‌దీప్ సింగ్‌కు మంచి రికార్డే ఉంది. గత ఏడాది జరిగిన టీ20 వరల్డ్





కప్ ను టీమిండియా గెలుచుకోవడంలో అర్ష్‌దీప్ కీలకంగా వ్యవహరించాడు. 8 మ్యాచుల్లో 17 వికెట్లు తీశాడు. అయితే ప్రస్తుతం అంతర్జాతీయ టీ20 ల్లో అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అగ్ర స్థానంలో ఉన్నాడు. 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్లతో టాప్ లో ఉన్నాడు. ఆ తర్వాత అర్ష్‌దీప్ సింగ్ 60 మ్యాచుల్లో 95 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.కాబట్టి ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరగబోయే సిరీస్‌లో అర్షదీప్ సింగ్ ఐదు వికెట్లు తీయగలిగితే.. టీ20ల్లో 100 వికెట్లు ఖాతాలో వేసుకున్న తొలి భారత బౌలర్‌గానూ రికార్డు సృష్టిస్తాడు.

## స్పోర్ట్స్

## 13 ఏళ్ల తర్వాత దేశవాళి టోర్నీల్లోకి కోహ్లీ

టీమ్‌ఇండియా రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ 13 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో బరిలో దిగనున్నాడు. గతకొంతకాలంగా ఫామ్? లేమితో సతమతమవుతున్న ఈ స్టార్ క్రికెటర్?, తన పెర్ఫామెన్స్?ను మెరుగుపరుచుకునేందుకు సిద్ధమయ్యాడు. 2012లో చివరగా రంజీ మ్యాచ్ ఆడాడు. మళ్లీ ఇన్నేళ్లకు ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీలో ఆడనున్నాడు. ఇక జనవరి 30 నుంచి రైల్వేస్‌తో జరగనున్న చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ





తరఫున బరిలోకి దిగనున్నాడు. అంతకుముందు జనవరి 23 నుంచి ఢిల్లీ, సౌరాష్ట్ర మ్యాచ్ మొదలవనుంది. అయితే మెడనొప్పి కారణంగా విరాట్ ఈ మ్యాచ్ ఆడట్లేదు. కానీ రైల్వేస్‌తో మ్యాచ్‌కు మాత్రం అందుబాటులో ఉంటానంటూ ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్‌కు సమాచారం అందించాడు. ఢిల్లీ టీమ్ హెడ్ కోచ్ శరణ్‌దీప్ సింగ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని టైమ్?లో అందుబాటులో ఉంటే ప్లేయర్లు తప్పకుండా దేశవాళీ లీగ్‌ల్లో ఆడాలని ఇటీవల బీసీసీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో స్టార్ క్రికెటర్లకు మినహాయింపులు ఉండవని పేర్కొంది. దీంతో రోహిత్ శర్మతో పాటు రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ లాంటి ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో ఆడనున్నారు. గతేడాది 10 టెస్టుల్లో విరాట్ కోహ్లీ 24.52 సగటుతో కేవలం 417 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక శతకం, ఒక హాఫ్ సెంచరీ ఉంది. ఓవరాల్ గా అన్ని ఫార్మాట్లలో కలిపి గతేడాది 32 ఇన్నింగ్స్ ల్లో 21.83 సగటుతో కేవలం 655 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. మరోవైపు, పేలవ ఫామ్?తో ఇబ్బందిపడుతున్న కోహ్లీకి భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ మద్దతుగా నిలిచాడు. కోహ్లీ మంచి ఫిట్?నెస్?తో ఉన్నాడని, అతడు మరికొన్నేళ్లు క్రికెట్ ఆడొచ్చని అభిప్రాయపడ్డాడు. "నేను ఇప్పటికీ కోహ్లీకి మద్దతు ఇస్తున్నాను. 36 ఏళ్ల వయసులో కూడా అతను ఎప్పటిలాగే ఫిట్?గా ఉన్నాడు. అతని ఫిట్?నెస్ స్థాయిలు అద్భుతంగా ఉన్నాయి." అని బంగర్ అన్నాడు.

# విజయ్ సినిమా టీజర్ రెడీ

ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ12. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని ఇప్పటికే వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ప్రస్తుతం ఈ సినిమా టీజర్ ఎప్పుడనే వార్త బయటకు వచ్చింది. ఈ మూవీ టీజర్ రెడీ అయింది. ఫిబ్రవరి 7న టీజర్ విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నారు. టీజర్‌లో విడుదల తేదీ చెప్పబోతున్నారంటూ.. మే 30 డేట్‌ను మరోసారి గుర్తు చేసింది పీఆర్ టీం. ఇంకేంటి మరి త్వరలోనే వీడీ12 టీజర్ రాబోతుందన్నమాట. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. వీడీ 12లో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. ఇందులో విజయ్ దేవరకొండ పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. విజయ్ దేవరకొండ ఈ ప్రాజెక్టుతోపాటు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వంలో సినిమా కూడా చేస్తున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది.






# ఏసుబాయిగా రష్మిక

## -ఆకట్టుకుంటున్న న్యూగెటప్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

# .క్యాజువల్ లుక్‌లో మెరిసిన నిత్యామీనన్..

సినీ ఇండస్ట్రీలో టాలెంటెడ్ హీరోయిన్ గా పేరు తెచ్చుకున్న భామల్లో నిత్యామీనన్ ఒకరు. తన నటనతో నిత్యా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. అలా ఎలా సినిమాతో తెలుగులోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. గ్లామర్ షోకు దూరంగా ఉంటూ కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించిన ఈ అమ్మడు..ప్రస్తుతం నిత్యామీనన్ ఎక్కువగా తమిళ్, మలయాళ సినిమాల్లోనే నటిస్తుంది. తెలుగులో చివరిగా పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాలో కనిపించింది ఈ చిన్నది ఆతర్వాత మరో తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇటీవలే తిరుచిత్రంబలం సినిమాలో తన నటనకు ఉత్తమ నటిగా జాతీయ ఫిల్మ్ అవార్డ్ అందుకున్న సంగతి తెలిసిందే.తిరుచిత్రంబలం సినిమా 2022లో థియేటర్లలో విడుదలైంది. ఇందులో ధనుష్, నిత్యా మీనన్, ప్రకాష్ రాజ్, భారతీరాజా, రాశి ఖన్నా, ప్రియా భవానీ శంకర్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఇక సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే నిత్యామీనన్ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఎలాంటి గ్లామర్ షో లేకుండా బ్యూటీ ఫుల్ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటుంది ఈ చిన్నది.





# ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన సైఫ్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492